www.nagaranijam.com PRGI/RNI NO: APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN TV TELANGANA నగర నిజం

సంపుటి : 13 | సంచిక : 265 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 14 ఆదివారం, డిసెంబర్ 2025 | పేజీలు : 4+ | ₹ 3

Volume : 13 | Issue : 265 | Rangareddy | Editor : Yela.Purushotham | 14 Sunday, December 2025 | Pages : 4 + | Price : 3/-

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం





- ముకునూరులో భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి
- గ్రామంలో నూతన కూరగాయల మార్కెట్ ఏర్పాటుకు కృషి
- కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి సన్నాయిల శిల్పా - ప్రేమకర్ ను గెలిపించండి
- ఎన్నికల ప్రచారంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- మూకునూర్ గ్రామంలో జోరుగా కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 13 ( నగరనిజం ) : కాంగ్రెస్ పార్టీతోనే అభివ ృద్ధి, సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఇబ్రహీంపట్నం మండలం ముకునూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సన్నాయిల శిల్పా - ప్రేమాకర్ కు మద్దతుగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అందిస్తోందని అన్నారు. గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్ల కాలంలో అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తుందని తెలిపారు. ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తోందన్నారు. ఉచిత బస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. గ్రామంలో ఎన్నో ఏండ్ల నుండి పెండింగులో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా నూతన కూరగాయల మార్కెట్ ను ఏర్పాటు చేసేందుకు క ృషి చేస్తానని తెలిపారు. భవిష్యత్తులో గ్రామాల అభివ ృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం క ృషి చేస్తుందని చెప్పారు. అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ సర్పంచ్, వార్డు సభ్యులను గెలిపించుకోవాలని కోరారు. ఇతరుల మాయమాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. ఓటుకు నోటు అమ్ముకోవద్దని అన్నారు. ప్రజలు ఒకటికి రెండుసార్లు ఆలోచించి గ్రామాల్లో ఉండే స్థానికులను మాత్రమే గెలిపించుకోవాలని కోరారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకులను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సన్నాయిల శిల్పా - ప్రేమాకర్ ను బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను ఎమ్మెల్యే కోరారు. అనంతరం కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి సన్నాయిల శిల్పా - ప్రేమాకర్ మాట్లాడుతూ.. బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే.. భూ సమస్యల పరిష్కారానికి, గ్రామాభివ ృద్ధికి క ృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటూ పేదల సంక్షేమానికి పాటుపడతానన్నారు. కావున ముకునూరు గ్రామ ప్రజలంతా ఆశీర్వదించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ మహిపాల్, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌గా గెలిపించండి... సెల్ ఫోన్ సిగ్నల్ సమస్యను పరిష్కరిస్తా





- నెర్రపల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లడమే తమ ధ్యేయం
- గ్రామ అభివృద్ధే ధ్యేయం, ప్రజాసేవే మా లక్ష్యం
- అవకాశం ఇచ్చి ఆశీర్వదిస్తే అండగా ఉంటా
- అవకాశవాదుల ప్రోలోభాలకు ఓటర్లు లొంగొద్దు
- ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తా
- నిష్పక్షపాతంగా నిబద్ధతతో బాధ్యతాయుతంగా పనిచేస్తా
- బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి
- నెర్రపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి బొడ్డు లక్ష్మి - శ్రీకాంత్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 13 ( నగరనిజం ) :** తొలిసారిగా ప్రజాసేవకు అంకితమవుదామనే ఉద్దేశ్యంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ గా పోటీ చేస్తున్నానని, ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని నెర్రపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి బొడ్డు లక్ష్మి - శ్రీకాంత్ రెడ్డి గ్రామ ప్రజలను కోరారు. ఎన్నికల్లో తనను సర్పంచ్ గా గెలిపిస్తే ప్రజల సమస్యలు తీరుస్తానని హామీ ఇచ్చారు. సెల్ ఫోన్ సిగ్నల్ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఇబ్రహీంపట్నం మండలం నెర్రపల్లి గ్రామంలో పెద్దలు, రైతులు, మహిళలు, యువకులు, బలపరిచిన రైతు బిడ్డ బొడ్డు లక్ష్మి - శ్రీకాంత్ రెడ్డి తమ మద్దతు దారులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వారు మాట్లాడుతూ... మండలంలోని నెర్రపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మీ ముంగిటకు వస్తున్నట్లు పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ గా తనను గెలిపిస్తే ప్రజల సమస్యల పరిష్కారానికి, గ్రామాభివ ృద్ధికి క ృషి చేస్తానని తెలిపారు. మొదటిసారిగా ఎన్నికల బరిలో నిలుస్తున్నానని, గ్రామస్థుల మద్దతుతో కూడగట్టుకొని ప్రజల సహకారంతో నామినేషన్ వేసినట్లు తెలిపారు. గ్రామ ప్రజలకు తాము నిరంతరం అందుబాటులో ఉంటూ సైనికుడిలా సేవలందిస్తానని తెలిపారు. గ్రామ ప్రజలకు ఏ ఆపద వచ్చినా ఆదుకోవడంలో తాము ఎల్లప్పుడూ ముందుంటానని చెప్పారు. నిష్పక్షపాతంగా నిబద్ధతతో బాధ్యతాయుతంగా ఉండి గ్రామ సమస్యలను పరిష్కరించేందుకు సాయ,శక్తులా క ృషి చేస్తానని తెలిపారు. గ్రామ ప్రజలకు తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు క ృషి చేస్తానని తెలిపారు. విద్య, వైద్యం ఉపాధి రంగాల్లో యువతకు సహాయం చేస్తూ ముందుకు వెళ్తానని చెప్పారు. యువతకు అన్ని విధాలా అండగా ఉంటానన్నారు. గ్రామ ప్రజలకు చేదోడు,వాదోడుగా ఉండి సేవలను అందిస్తానని పేర్కొన్నారు. ప్రజా శ్రేయస్సు కోసం అహర్నిశలు పాటుపడతానని అన్నారు. గ్రామం కోసం, గ్రామాభివ ృద్ధి కోసం శ్రమించే నాయకురాలిని సర్పంచ్ గా గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. గ్రామంలో ప్రత్యేకంగా వాడవాడలా, గల్లిగల్లిలో కనీస వసతులు కల్పించేందుకు క ృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా గ్రామానికి పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించేందుకు అంకితభావంతో క ృషి చేస్తానని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అభివ ృద్ధికి క ృషి చేస్తానని తెలిపారు. బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి క ృషి చేస్తానని తెలిపారు. గ్రామాన్ని అభివ ృద్ధి పథంలో నడిపేందుకు నిరంతరం క ృషి చేస్తానని స్పష్టం చేశారు. కావున గ్రామ ప్రజలంతా ఆశీర్వదించి ఓటు ద్వారా మద్దతు తెలిపి అత్యధిక మెజారిటీతో తనను గెలిపించాలని గ్రామ ప్రజలను ఆమె కోరారు. బ్యాట్ గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించాలని వారు కోరారు. ఎన్నికల ప్రచారంలో గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ చేరుకున్న రాహుల్ గాంధీ

- శంషాబాద్ విమానాశ్రయంలో రాహుల్ గాంధీకి ఘనంగా స్వాగతం పలికిన సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్
- ఎయిర్ పోర్ట్ నుండి ఫలక్ నుమా ప్యాలెస్ కు వెళ్లిన రాహుల్ గాంధీ



**రాజేంద్రనగర్,డిసెంబర్ 13 (నగరనిజం ప్రతినిధి):**కాంగ్రెస్ యువనేత, పార్లమెంట్ లో విపక్ష నేత రాహుల్ గాంధీ శనివారం నాడు హైదరాబాద్ పర్యటనకు వచ్చారు. ఢిల్లీ నుండి ప్రత్యేక విమానంలో శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న రాహుల్ గాంధీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొంగులేటి, మైనార్టీ సంక్షేమ శాఖ చైర్మన్ ఫయ్యాం ఖురేషి తదితర నేతలు ఘనంగా స్వాగతం పలికారు. హైదరాబాద్ లోని ఉప్పల్ స్టేడియం వేదికగా సీఎం రేవంత్ రెడ్డి తో పాటు ప్రపంచ ఫుట్ బాల్ దిగ్గజం మెస్సీ ఆడనున్న ఫుట్ బాల్ ఫ్రెండ్లీ మ్యాచ్ ను తిలకించడానికి గాను రాహుల్ గాంధీ హైదరాబాద్ పర్యటనకు వచ్చారు. రాహుల్ గాంధీ పర్యటన నేపథ్యంలో శంషాబాద్ విమానాశ్రయం వద్ద పోలీసులు గట్టి భద్రతా చర్యలు చేపట్టారు. సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాష్ మహంతి, శంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్ స్వయంగా విమానాశ్రయాన్ని సందర్శించి భద్రతా చర్యలను సమీక్షించారు. శంషాబాద్ విమానాశ్రయం నుండి రాహుల్ గాంధీ నేరుగా హైదరాబాద్ లోని ఫలక్ నుమా ప్యాలెస్ కు బయలుదేరి వెళ్లారు.



## ఇలాంటి అబ్బాయిలకు గుణపాఠం నేర్పించాల్సిందే

- సుప్రీంకోర్టు

**హైదరాబాద్,నగరనిజం** ముంబయిలో గతేడాది చోటుచేసుకున్న హిట్-అండ్-రన్ కేసు లో సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. తనకు బెయిల్ ఇవ్వాల్సిందిగా కోరుతూ.. నిందితుడు మిహిర్ షా వేసిన పిటిషన్‌పై దర్యాప్తునకు నిరాకరించింది ఇలాంటి అబ్బాయిలకు తగిన గుణపాఠం నేర్పించాల్సిందేనని వ్యాఖ్యానించింది. హిట్-అండ్-రన్ కేసులో బైక్‌పై వస్తోన్న వారిని అతివేగంగా తన కారుతో ఢీకొట్టడమే కాకుండా నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడని జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఏజీ మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. చేసిన నేరానికి గానూ అతడు కొద్ది రోజుల పాటు జైల్లోనే ఉండాలని ఆదేశించింది. గతేడాది ముంబయిలోని వర్లీ ప్రాంతంలో శివసేన నేత రాజేశ్ షా కుమారుడు మిహిర్ షా మద్యం మత్తులో బీఎండబ్ల్యూ కారును వేగంగా నడుపుతూ ముందు వెళ్తున్న స్కూటీని ఢీకొట్టాడు. దీంతో స్కూటీపై ఉన్న దంపతులు ఎగిరిపడ్డారు. వేగంగా వెళ్తున్న కారు మహిళపై నుంచి దూసుకెళ్లడంతో కావేరి నక్వా (45) అక్కడికక్కడే మరణించగా.. ఆమె భర్త గాయపడ్డారు. అయితే, ప్రమాదం తర్వాత మిహిర్ ఘటనకు కొద్ది దూరంలో తన కారును వదిలేసి ఆటోలో అక్కడి నుంచి పరారయ్యాడు. అనంతరం పోలీసులు అతడిని అరెస్టు చేశారు. ఈ కేసులో బెయిల్ ఇవ్వాలని మిహిర్ ముంబయి హైకోర్టులో పిటిషన్ వేయగా న్యాయస్థానం నిరాకరించింది. దీంతో అతడు సుప్రీంను ఆశ్రయించాడు.

## జనవరి 10 న హైదరాబాద్‌లో నిరి9 అంతర్జాతీయ చలనచిత్రోత్సవం 2025




**హైదరాబాద్ డిసెంబర్ 13, (నగరనిజం)** : నిరి9 అంతర్జాతీయ చలనచిత్రోత్సవం తమ మూడవ ఎడిషన్‌తో హైదరాబాద్‌కు తిరిగి రానుంది. ఈ చిత్రోత్సవం జనవరి 10 మరియు 11, 2026 తేదీలలో హైదరాబాద్ లో జరుగనుంది. ఈశాన్య రాష్ట్రాలు , తెలంగాణ మధ్య సాంస్కృతిక సమ్మేళనంలో ఒక ముఖ్యమైన ఘట్టంగా ఇది నిలవనుంది. తెలంగాణ గవర్నర్ కార్యాలయం మరియు తెలంగాణ సాంస్కృతిక శాఖ సహకారంతో నిర్వహించబడుతున్న ఈ చిత్రోత్సవం, ఈశాన్య రాష్ట్రాలతో కళాత్మక మరియు సాంస్కృతిక సంబంధాలను పెంపొందించుకోవడంలో రాష్ట్రానికి పెరుగుతున్న ఆసక్తిని ప్రతిబింబిస్తుందని నిరి 9 ఫెస్టివల్ డైరెక్టర్ డాక్టర్ జున్మోని దేవి ఖౌండ్ తెలిపారు.ఈ సంవత్సరం, ఈ ఉత్సవానికి వివిధ విభాగాలలో 176 చిత్రాలు తమ ఎంట్రీలు పంపించాయని, వీటిలో 40 ఫీచర్ ఫిల్మ్‌లు, 65 షార్ట్ ఫిల్మ్‌లు, 56 లఘు చిత్రాలు మరియు 15 డాక్యుమెంటరీలు ఉన్నాయన్నారు. జాతీయ మరియు ప్రపంచ చలనచిత్ర రంగంలో ఈ చిత్రోత్సవం కు పెరుగుతున్న ఆదరణను చాటి చెబుతోందని, ఎంపికైన చిత్రాల నుండి టాప్ 19 చిత్రాలు హైదరాబాద్‌లో జరిగే చివరి రౌండ్‌లో ప్రదర్శించబడతాయన్నారు. (వీటిలో ఫీచర్ ఫిల్మ్ 6, షార్ట్ ఫిల్మ్ 5, లఘు చిత్రం 5, డాక్యుమెంటరీ 3 ఉన్నాయి) ఆల్ అస్సాం సినీ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ మరియు 'గముస' అనే స్వఛరేద సంస్థ ఈ కార్యక్రమ నిర్వహణలో నిరి9కి సహకరిస్తున్నాయని, తెలంగాణ ప్రభుత్వం, అస్సాం ప్రభుత్వం ఈ కార్యక్రమానికి మద్దతు ఇస్తున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమం కేవలం ఒక ఫెస్టివల్ మాత్రమే కాదుబీ ఇది కథలు, సంస్కృతులు, అనుబంధాల ఉద్యమం అన్నారు. హైదరాబాద్‌లో ఈ ఉత్సవాన్ని నిర్వహించడం అనేది సినిమా ద్వారా భారతదేశపు ఈశాన్య ప్రాంతాన్ని మరియు తెలంగాణను దగ్గర చేయడానికి మా నిబద్ధతను ప్రతిబింబిస్తుందని చెప్పారు. నిరి9 అంతర్జాతీయ చలనచిత్రోత్సవం 2025కి సాంస్కృతిక శోభను జోడిస్తూ అంతర్జాతీయ కళాకారిణి కార్లిటా మౌహిని, దిగ్గజ సంగీతకారుడు లౌ మజావ్, మోనిషా బోర్డోలోయ్ ప్రదర్శనలు ఉంటాయని, అలాగే ఈ కార్యక్రమంలో అస్సామీ, తెలంగాణ జానపద, సాంప్రదాయ న ృత్యాలు, సంగీతం కూడా ప్రదర్శించబడతాయని తెలిపారు.

నగరనిజం

14 ఆదివారం, డిసెంబర్ 2025

## అయ్యప్ప స్వాములకు అన్నప్రసాదం చేసిన మాజీ ఎంపీటీసీ సత్యమ్మ కుమారుడు శ్రీనివాస్, శ్రీకాంత్,





**షాద్ నగర్, 13 డిసెంబర్ (నగర నిజం) :** కొత్తూరు మున్సిపాలిటీ కేంద్రంలోని హను మాన్ దేవాలయంలో అయ్యప్ప సేవా సమితి కమిటీ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి మద్యారి సత్యమ్మ కుమారుడు శ్రీనివాస్, శ్రీకాంత్ అయ్యప్ప మాలధారులకు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో , మాజీ ఎంపిటిసి ఎర్రవెల్లి ప్రసన్న నాగరాచారి, అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ మాదారం నరసింహా గౌడ్, కొండ రెడ్డి విష?మూర్తి, గోపి శంకర్, ఎలక్ట్రిషన్ బాలు గౌడ్, శంకర్, పిట్టల శేఖర్ గౌడ్, వెంకటేష్ ,జీవాజి వంశి గౌడ్, అయ్యప్ప స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సప్పగూడ నూతన సర్పంచ్‌కు ఘన సన్మానం





**షాద్ నగర్, 13 డిసెంబర్ (నగర నిజం) :** నందిగామ మండల పరిధిలోని నర్సప్పగూడ గ్రామంలో నూతనంగా సర్పంచ్‌గా ఎన్నికైన కొడిచెర్ల రాజేశ్వరి శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించారు. ఎన్కిరాల నరసింహ గౌడ్ తన నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులకు శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోవిందు అశోక్ యాదయ్య, బీజేపీ జనరల్ సెక్రటరీ నరసింహ గౌడ్, జంగిలి మల్లయ్యతో పాటు నూతనంగా గెలుపొందిన వార్డు సభ్యులు పాల్గొన్నారు. అలాగే కొండన్నగూడెం సత్యం, మండే కృష్ణ , నీరటి రాఘవేందర్, కొడిచెర్ల సిద్ధూ, జంగిల్ శేఖర్, కాట్న శేఖర్, ఆంజనేయులు, జంగిలి శేఖరు, బిజిలి కుమార్, నీరటి శ్రీశైలం, పెంటమీది శంకరయ్య, కన్నా కె. పెంటయ్య, ఎన్ యాదయ్య, రాము, శీను, శివ, రఘు, లింగం, అనిల్, కంద్యానం రమేష్, గురుస్వామి, అయ్యప్ప స్వాములు తదితరులు హాజరయ్యారు. యువత, మహిళలు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు .గ్రామంలో జరిగిన ఎన్నికల్లో టీఆర్ఎస్ కార్యకర్తలు పట్టుదలతో పనిచేసి విజయంలో కీలక పాత్ర పోషించారని నాయకులు పేర్కొన్నారు. వారి సమిష్టి కృషితోనే ఈ విజయం సాధ్యమైందని తెలిపారు. నూతన సర్పంచ్ గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. గ్రామస్తులు కూడా సర్పంచ్‌కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## వెంకమ్మగూడ గ్రామ సర్పంచ్ అశోక్‌కు ఘనంగా సన్మానించిన కారోబార్ సిద్ధూ



**షాద్ నగర్, 13 డిసెంబర్ (నగర నిజం) :** నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామంలో నూతనంగా సర్పంచ్‌గా గెలుపొందిన గొల్లపల్లి అశోక్‌ను కారోబార్ సిద్ధూ పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందరరేగా అశోక్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ వార్డ్ నెంబర్ వడ్డే శ్రీనివాస్, గ్రామపంచాయతీ మాజీ వాష్పన్ నెంబర్ వడ్డే నారాయణ, మరియు మంకాల శ్రీను, గ్రామ పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు.

# గెలిపించండి... ధర్మన్నగూడ - తులేకలాన్ రోడ్డు బాగు చేస్తా





- ప్రభుత్వ పాఠశాలలో కనీస సౌకర్యాల కల్పనకు కృషి
- గ్రామంలో నూతన గ్రంథాలయ ఏర్పాటుకు ప్రత్యేక కృషి
- అభివృద్ధే ధ్యేయం, ప్రజాసేవే మా లక్ష్యం
- అవకాశం ఇచ్చి ఆశీర్వదిస్తే అండగా ఉంటా
- అవకాశవాదుల ప్రోలోభాలకు ఓటర్లు లొంగొద్దు
- నిష్పక్షపాతంగా నిబద్ధతతో బాధ్యతాయుతంగా పనిచేస్తా
- బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి
- ధర్మన్నగూడ గ్రామ సీపీఐ(ఎం) సర్పంచ్ అభ్యర్థి మండల సరిత - గోపాలకృష?
- ధర్మన్నగూడలో మద్దతుదారులతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం

**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 13 ( నగరనిజం ) :** తొలిసారిగా ప్రజాసేవకు అంకితమవుదామనే ఉద్దేశ్యంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ గా పోటీ చేస్తున్నానని, ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని ధర్మన్నగూడ గ్రామ సీపీఐ(ఎం) సర్పంచ్ అభ్యర్థి మండల సరిత - గోపాలకృష్ణ గ్రామ ప్రజలను కోరారు. ఎన్నికల్లో తనను సర్పంచ్ గా గెలిపిస్తే ప్రజల సమస్యలు తీరుస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం యాచారం మండలం ధర్మన్నగూడ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సీపీఐ(ఎం) అభ్యర్థి మండల సరిత - గోపాలకృష? ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె మాట్లాడుతూ... మండలంలోని ధర్మన్నగూడ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మీ ముంగిటకు వస్తున్నట్లు పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ గా తనను గెలిపిస్తే ప్రజల సమస్యల పరిష్కారానికి, గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. మొదటిసారిగా ఎన్నికల బరిలో నిలుస్తున్నానని, గ్రామస్థుల మద్దతుతో కూడగట్టుకొని ప్రజల సహకారంతో నామినేషన్ వేసినట్లు తెలిపారు. గ్రామ ప్రజలకు తాము నిరంతరం అందుబాటులో ఉంటూ సైనికుడిలా సేవలందిస్తానని తెలిపారు. గ్రామ ప్రజలకు ఏ ఆపద వచ్చినా ఆదుకోవడంలో తాము ఎల్లప్పుడూ ముందుంటానని చెప్పారు. ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించేందుకు కృషి చేస్తానని తెలిపారు. యువతకు క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసి, ప్రతి సంక్రాంతికి క్రీడోత్సవాలు నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నిష్పక్షపాతంగా నిబద్ధతతో బాధ్యతాయుతంగా ఉండి గ్రామ సమస్యలను పరిష్కరించేందుకు సాయ, శక్తులా కృషి చేస్తానని తెలిపారు. గ్రామ ప్రజలకు తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. విద్య, వైద్యం ఉపాధి రంగాల్లో యువతకు సహాయం చేస్తూ ముందుకు వెళ్తానని చెప్పారు. యువతకు అన్ని విధాలా అండగా ఉంటానన్నారు. గ్రామ ప్రజలకు చేదోడు,వాదోడుగా ఉండి సేవలను అందిస్తానని పేర్కొన్నారు. ప్రజా శ్రేయస్సు కోసం అహర్నిశలు పాటుపడతానని అన్నారు. గ్రామం కోసం, గ్రామాభివృద్ధి కోసం శ్రమించే నాయకురాలిగా సర్పంచ్ గా గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. గ్రామంలో ప్రత్యేకంగా వాడవాడలా, గల్లిగల్లిలో కనీస వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా గ్రామానికి పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించేందుకు అంకితభావంతో కృషి చేస్తానని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలను ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా తీర్చిదిద్దుతానని అన్నారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. నూతన ఫించన్లు, రేషన్ కార్డుల కొరకు కృషి చేస్తానని తెలిపారు. కావున గ్రామ ప్రజలంతా ఆశీర్వదించి ఓటు ద్వారా మద్దతు తెలిపి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో తనను గెలిపించాలని గ్రామ ప్రజలను ఆమె కోరారు. ఎన్నికల ప్రచారంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు పి.అంజయ్య, మాజీ సర్పంచ్ భాషయ్య, నాయకులు శ్రీమన్నారాయణ, రమేష్, శ్రీశైలం, ఉమ, నాయకులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.



## ఉంగరం గుర్తుకు ఓటు వేసి గౌరి శంకర్ ను గెలిపించండి

- ఎన్నికల ప్రచారంలో రైతుబంధు జిల్లా మాజీ చైర్మన్ వంగేటి లక్ష్మారెడ్డి



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 13 ( నగరనిజం ) :** బీఆర్ఎస్ అభ్యర్థులకే ప్రజలంతా పట్టం కట్టాలని రైతుబంధు జిల్లా మాజీ చైర్మన్, తుర్కయాంజల్ రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్ వంగేటి లక్ష్మారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం అబ్దుల్లాపూర్మెట్ మండల పరిధిలోని బాటసింగారం, కొత్తగూడెం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి ఎర్రవల్లి గౌరీ శంకరచారికి మద్దతుగా గ్రామంలో ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గత ప్రభుత్వంలో కేసిఆర్ చేసిన అభివృద్ధికి వివరిస్తూ ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ... గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలంతా బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ మోసాలను ప్రజలంతా గమనించాలని కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలం చెందిందని దుయ్యబట్టారు. ఇప్పటికీ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి మాత్రమే గ్రామాల్లో కనిపిస్తుందని అన్నారు. అభివృద్ధి,సంక్షేమం కేవలం బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని చెప్పారు. కాంగ్రెస్ మాయమాటలు ఓటర్లు నమ్మొద్దన్నారు. బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఎర్రవల్లి గౌరీ శంకర్ ను ప్రజలంతా ఆశీర్వదించాలని కోరారు. కావున గ్రామ ప్రజలంతా మీ అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తుకు ఓటు వేసి ఎర్రవల్లి గౌరీ శంకర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను ఆయన కోరారు. ఎన్నికల ప్రచారంలో మాజీ సర్పంచ్ నోముల జగదీష్, మాజీ ఎంపీపీ మంజూల దేవేందర్ గౌడ్, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన రెండేళ్ల హేమంత్‌ను గంటలో తల్లిదండ్రుల చెంతకు చేర్చిన బాలానగర్ పోలీసులు

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 13 (నగర్ నిజాం ప్రతినిధి):** తప్పిపోయిన రెండేళ్ల బాలుడిని కేవలం గంట వ్యవధిలోనే సురక్షితంగా తల్లిదండ్రుల చెంతకు చేర్చిన ఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. సాంకేతిక పరిజ్ఞానం, వాట్సాప్ గ్రూపుల సహకారంతో పోలీసులు చురుకుగా స్పందించడంతో ఈ ఘటన సానుకూల ముగింపు పొందింది.

### బాలుడు ఎలా తప్పిపోయాడు

: బాలానగర్ గురుమూర్తి నగర్‌కు చెందిన మహేందర్ కుమారుడు హేమంత్ (2) స్థానిక పిల్లలతో ఆడుకుంటూ దారితప్పాడు. కొంతసేపటి తర్వాత గిరీనగర్ ప్రధాన రహదారిపై దిక్కుతోచక తిరుగుతుండగా, స్థానికులు గమనించి వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించారు.

### పోలీసుల వేగవంతమైన చర్య:

సమాచారం అందుకున్న వెంటనే పెట్రోలింగ్ కారులో ఉన్న పోలీసులు ఖదీర్, రత్నం ఘటనాస్థలానికి చేరుకుని బాలుడిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం సీఐ నర్సింహ రాజుకు వివరాలు తెలియజేశారు. హేమంత్ తల్లిదండ్రులను గుర్తించేందుకు పోలీసులు విస్తృతంగా ఆరా తీశారు. మొదట




పరిసర ప్రాంతాల్లో ఫోటో చూపించినా ఫలితం లేకపోవడంతో, పోలీసులు కొత్త వ్యూహంగా బాలుడి ఫోటోను గిరీనగర్ పరిసర వాట్సాప్ గ్రూప్‌లలో పంపారు.

### వాట్సాప్ సహకారంతో గుర్తింపు:

ఆ ఫోటోను చూసిన హేమంత్ తల్లిదండ్రులు తమ కుమారుడు అని గుర్తించి హుటాహుటిన బాలానగర్ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. పోలీసులు బాలుడి వివరాలు ధ్రువీకరించిన అనంతరం క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించారు.

### పోలీసులకు కుటుంబ కృతజ్ఞతలు:

తమ కుమారుడిని కేవలం గంటలో సురక్షితంగా అందించినందుకు హేమంత్ కుటుంబ సభ్యులు ఇన్స్పెక్టర్ నర్సింహ రాజు, సిబ్బంది ఖదీర్, రత్నం లకు కృతజ్ఞతలు తెలిపారు. వేగంగా స్పందించిన బాలానగర్ పోలీసుల చర్య పట్ల స్థానికులు ప్రశంసలు కురిపించారు.

# గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్



మెదక్ బ్యూరో: నగర నిజం: 13 డిసెంబర్ 2025:శనివారం జిల్లా కేంద్రంలోని బాలుర జూనియర్ కాలేజ్ గ్రౌండ్ ప్రాంగణంలో 14వ తేదీన జరుగనున్న పోలింగ్ నిర్వహణకు పంపిణీ చేస్తున్న మెటీరియల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రెండో విడత జరుగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓటర్లు తమ హక్కు వినియోగించుకోవడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో వయో వృద్ధులు, దివ్యాంగుల కొరకు వీల్ ఛైర్లు అందుబాటులో ఉంచాలని సంక్షేమ అధికారికి సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో మెటీరియల్ తీసుకున్న పిఓ, ఓపిఓలు మెటీరియల్ జాగ్రత్తగా పరిశీలించాలని, ఏదేని కొరత ఉన్నట్లు గమనిస్తే తక్షణమే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. శనివారం సాయంత్రం వరకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకుని 14వ తేదీన పోలింగ్ నిర్వహణకు ఓటింగ్ కంపార్ట్ మెంట్ వంటి అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమై మధ్యాహ్నం వంటి గంటకు పూర్తి అవుతుందని, తదుపరి 2 గంటల నుండి లెక్కింపు ప్రారంభించాలన్నారు. లెక్కింపు పూర్తి అయిన తదుపరి సాధారణ పరిశీలకుల అనుమతితో గెలుపొందిన అభ్యర్థులను ప్రకటించాలని స్పష్టం చేశారు. పీ.ఓలు, ఓ.పీ.ఓలు అందరు హాజరయ్యారా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. హాజరు కానీ సిబ్బంది వివరాలు అందచేయాలని, తదుపరి వారిపై ఎన్నికల సంగం మార్గదర్శకాల మేరకు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం పిఓలు, ఓపిఓలతో మొత్తం మెటీరియల్ తీసుకున్నారా, పరిశీలించారా, అన్ని సక్రమంగా ఉన్నాయా లేదా పరిశీలించి ఏమైనా లోటుపాట్లు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ నిర్వహణ, తదుపరి ఓట్లు లెక్కింపులో ఎలాంటి పొరపాటుకు అవకాశం లేకుండా ఎన్నికల సంగం మార్గదర్శకాలు మేరకు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. పోలింగ్ సామాగ్రి తరలింపును రూటు అధికారులు పర్యవేక్షణతో పాటు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఉంటుందని తెలిపారు. . ప్రతి ఓటరు నిష్పక్షపాతంగా, స్వేఛగా తమ ఓటు హక్కును వినియోగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి భుజంగరావు, తాహసిల్దార్ లక్ష్మణ్ బాబు, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్న సర్పంచ్ అభ్యర్థి బాకారం శిల్పా రెడ్డి






- **ఆశీర్వదించండి.. గెలిపించండి అంటూ జోరుగా ప్రచారం**
- **కాగజ్ ఘూట్ గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా**
- **కాగజ్ ఘూట్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్ళడమే తమ లక్ష్యం**
- **కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి**
- **కాగజ్ ఘూట్ గ్రామ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి బాకారం శిల్పా - నర్సింహా రెడ్డి**

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 13 ( నగరనిజం ) : మంచాల మండలం కాగజ్ ఘూట్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బాకారం శిల్పా - నర్సింహ రెడ్డి ప్రచారంలో దూసుకెళ్తున్నారు. తమను గెలిపిస్తే ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇస్తున్నారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానని హామీ ఇస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండల పరిధిలోని కాగజ్ ఘూట్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బాకారం శిల్పా – నర్సింహ రెడ్డి మద్దతు దారులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి బాకారం శిల్పా రెడ్డి మాట్లాడుతూ... గ్రామంలో మహిళలు, యువకులు గ్రామస్తులు తమకు పెద్ద ఎత్తున మద్దతు పలుకుతున్నారని అన్నారు. ఎన్నికల్లో కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే గ్రామాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. నిరుపేద కుటుంబాలల్లో వెలుగులు నింపేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఇతరుల మాయమాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. ప్రజలకు సేవ చేసుకుంటూ గ్రామాభివృద్ధికి కృషి చేయడమే తమ ధ్యేయమని అన్నారు. ఆశీర్వదించి గెలిపిస్తే.. గ్రామంలో కనీస సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. సీసీ కెమెరాలు, అంతర్గత మురికి కాలువలు, సీసీ రోడ్లు, విద్యుత్ దీపాలు, మంచినీటి సరఫరాను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడంలో ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డులు, ఫించన్లు మంజూరు కొరకు కృషి చేస్తానని తెలిపారు. విద్యాభివృద్ధికి కోసం ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేస్తానన్నారు. పదవి కోసం రాలేదని.. ప్రగతి కోసం వచ్చానని పేర్కొన్నారు. ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. నిస్వార్ధంగా గ్రామ ప్రజలకు సేవలు అందిస్తానని అన్నారు. గ్రామ ప్రజలకు ఏ ఆపద వచ్చినా ఆదుకోవడంలో తాము ఎల్లప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజల సంక్షేమమే తమ లక్ష్యమని అన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు శ్రమిస్తానని స్పష్టం చేశారు. తాను గ్రామ ప్రజల ఆశీస్సులతో సర్పంచ్ గా గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. కావున గ్రామ ప్రజలంతా కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను ఆమె అభ్యర్థించారు. కావున గ్రామ ప్రజలంతా నిండు మనస్సుతో, చల్లని దీవెనలతో ఆదరించి.. ఆశీర్వదించాలని ఆమె కోరారు. ఎన్నికల ప్రచారంలో గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# అధికార కాంగ్రెస్‌కు పంచాయతీ ఫలితాలు చెంప పెట్టులాంటిది

- **తిరుమలపూర్ వెళ్లాల్సిన సమయం వచ్చిందని హెచ్చరించిన తాండూర్ మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి**





నగర నిజం తాండూర్ ప్రతినిధి :::: వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గంలో నిర్వహించిన పంచాయితీ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో అధికార కాంగ్రెస్ కు చెంపదెబ్బ అని మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ అన్నారు. శుక్రవారం తాండూర్ పట్టణంలోని రోహిత్ రెడ్డి నివాసంలో జరిగిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. సర్పంచ్ ఎన్నికల ఫలితాలు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రభంజనం అని చెప్పుకుంటున్నారని.., కానీ వారు చేసిన దౌర్జన్య కాండకు నిదర్శనమని పేర్కొన్నారు.
వచ్చిన ఫలితాలు అధికార పార్టీకి చెంప పెట్టు లాంటిదని, కానీ ఇది.. దౌర్జన్య కాండకు నిదర్శనమని హెచ్చరించారు. కుప్పన్ కోట్ గ్రామ పంచాయతిలో బిఆర్ఎస్ శ్రేణులపై దాడులు చేయడం హేయ నీయమని అన్నారు. రానున్న ఎంపీటీసి, జడ్పిటిసి ఎన్నికల్లో జిల్లాలోని నాలుగు జడ్పిటిసి, జడ్పి పీఠాన్ని స్థానాలను కైవసం చేసుకుంటామని ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు. పంచాయితీ ఎన్నికతో నీ చాప్టర్ క్లోజ్ అని.. ఇక.. తిరుమలపూర్ వెళ్లాల్సిన సమయం వచ్చిందని పేర్కొన్నారు.

## ఇన్ముల్ నర్వ సర్పంచ్ లలిత గోపాల్ నాయక్‌కు ఘన సన్మానించిన మైనార్టీ సీనియర్ నాయకుడు తస్లీమ్ భాయ్, టిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు సయ్యద్ రషీద్



షాద్ నగర్, 13 డిసెంబర్ (నగర నిజం) : కొత్తూరు మండల పరిధిలోని ఇన్ముల్ నర్వ గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లలిత గోపాల్ నాయక్‌ను మైనార్టీ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు తస్లీం బాయ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులను కూడా శాలువాలతో సత్కరించారు. ఈ సందరరేగా టిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు సహిద్రషి పాల్గొని, గ్రామ అభివృద్ధికి నూతన సర్పంచ్ నాయకత్వంలో సమిష్టిగా పనిచేయాలని కోరారు. ప్రజలకు మంచి పాలన అందిస్తూ గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొని నూతన ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు.

# మక్తగూడ సర్పంచ్ శ్రీరాములు వార్డు సభ్యులకు ఘన సన్మానించిన మాజీ ఎమ్మెల్యే చౌల్లపల్లి ప్రతాప్ రెడ్డి



షాద్ నగర్, 13 డిసెంబర్ (నగర నిజం) : కొత్తూర్ మండలం మక్తగూడ గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ శ్రీరాములు, ఉప సర్పంచ్ రాములుగౌడ్, వార్డు సభ్యులను షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందరరేగా ప్రజాప్రతినిధులు గ్రామ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాందాస్ నాయక్, మల్లేష్, మక్తగూడ కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్ముల్ నర్వ గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులకు సన్మానించిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి



షాద్ నగర్, 13 డిసెంబర్ (నగర నిజం) : కొత్తూరు మండలం ఇన్ముల్ నార్వ గ్రామంలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌గా విజయం సాధించిన లలిత గోపాల్ నాయక్‌తో పాటు వార్డు సభ్యులను ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సూచించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మిట్టు నాయక్, అంజిరెడ్డి, అజయ్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ ఇంద్రసేనారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ రషీద్, పలువురు వార్డు సభ్యులు, మైనారిటీ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# మహిళల సాధికారతే దేశ అభివృద్ధికి మార్గం

- **రామచంద్రరావు**
- **సలారా ఫ్యాషన్ ఫుడ్ కల్చర్ ఎగ్జిబిషన్ ఘనంగా నిర్వహణ**



ఎల్బీనగర్, డిసెంబర్ 13, (నగర నిజం) మహిళలు స్వయం ఉపాధి రంగంలో ముందుకు రావాలని, అప్పుడే ఆర్థిక స్వావలంబన సాధ్యమవుతుందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు అన్నారు. గౌడ సరస్వతి సమాజ్ లో హ్యూమానిటీ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ మరియు చైర్మన్ కాలంశెట్టి లయ ఆధ్వర్యంలో నిర్వహించిన "సలారా ఎగ్జిబిషన్ డెస్టినేషన్" కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రామచందర్ రావు మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం మహిళల కోసం అమలు చేస్తున్న అనేక సంక్షేమ, ఉపాధి పథకాలు వారిని స్వయం ఆధారితులుగా తీర్చిదిద్దుతున్నాయని చెప్పారు. మహిళల అభివృద్ధి ద్వారానే కుటుంబం, సమాజం, దేశం అభివృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు సర్టిఫికెట్లు అందజేసిన రామచంద్రరావు, ఇలాంటి ఎగ్జిబిషన్లు మహిళల్లో వ్యాపార నైపుణ్యాలను వెలికితీసే వేదికలుగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు మేకల శిల్పా రెడ్డి, బిజెపి సీనియర్ నాయకురాలు నూకల పద్మా రెడ్డి, బిజెపి సీనియర్ నాయకురాలు పోరెడ్డి కవితా రెడ్డి, హ్యూమానిటీ చారిటబుల్ ట్రస్ట్ వైస్ ప్రెసిడెంట్ బి. వర కుమార్, జనరల్ సెక్రెటరీ నీరజ, ట్రెజరర్ కాశీనాథ్, సలారా నిర్వాహకులు రాజేశ్వరి, సుమతి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



## హనుమాన్ ఆలయంలో గ్రామ సర్పంచ్ బుగ్గ సాలయ్య దంపతులు, ప్రత్యేక పూజలు





**షాద్ నగర్, 13 డిసెంబర్ (నగర నిజం) :** నందిగామ మండల పరిధిలోని బుగ్గోనీగూడ గ్రామంలో హనుమాన్ దేవాలయంలో గ్రామ సర్పంచ్ బుగ్గ సాలయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుగ్గ సాలయ్య దంపతులు పాల్గొని హనుమాన్ స్వామికి అభిషేకాలు, ప్రత్యేక ఆరాధనలు చేశారు. గ్రామ అభివ ృద్ధి, ప్రజల సంక్షేమం కోసం స్వామి ఆశీస్సులు కోరుతూ పూజలు చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర రేగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బుగ్గ అనిల్, వార్డు సభ్యులు బుగ్గ భాస్కర్, బుగ్గ ప్రభాకర్, మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బుగ్గ శ్రావణ్, బుగ్గ కుమార్, బుగ్గ అంజయ్య, బుగ్గ శేఖర్ బుగ్గ రవి బుగ్గ రమేష్, శివరాజ్, రావులపల్లి అశోక్, బుగ్గ యాదయ్య, బుగ్గ నరసింహ గ్రామ పెద్దలు యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్ అప్పల సిద్దయ్యకు ఘన సన్మానం



**షాద్ నగర్, 13 డిసెంబర్ (నగర నిజం) :** నందిగామ మండల పరిధిలోని నర్సప్పగూడ గ్రామంలో నూతనంగా ఎన్నికైన ఉప సర్పంచ్ అప్పల సిద్దయ్యను, అన్న అప్పల యాదగిరి, రిపోర్టర్ నీరటి అశోక్ పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర రేగా నీరటి అశోక్ మాట్లాడుతూ గ్రామ అభివ ృద్ధి కోసం ఉప సర్పంచ్ అప్పల సిద్దయ్య ప్రజలతో కలిసి పనిచేయాలని ఆకాంక్షించారు. గ్రామ సమస్యల పరిష్కారానికి క ృషి చేస్తూ ఆదర్శ పాలన అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, స్థానిక నాయకులు పాల్గొని అభినందనలు తెలిపారు.

# శంషాబాద్ విమానాశ్రయంలో సందడి చేసిన ఫుట్ బాల్ దిగ్గజం మెస్సీ







- **ప్రత్యేక విమానంలో కోల్ కత్తా నుండి హైదరాబాద్ చేరుకున్న మెస్సీ**
- **శంషాబాద్ విమానాశ్రయం వద్ద మెస్సీ కి ఘనంగా స్వాగతం పలికిన ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్, సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి**
- **మెస్సీ పర్యటనతో శంషాబాద్ విమానాశ్రయం వద్ద భారీ భద్రతా చర్యలు**
- **విమానాశ్రయం వద్దకు చేరుకున్న మెస్సీ అభిమానులు**
- **కోల్ కత్తా ఘటన నేపథ్యంలో విమానాశ్రయం వద్ద మీడియాపై ఆంక్షలు విధించిన పోలీసులు**

**రాజేంద్రనగర్,డిసెంబర్ 13 (నగరనిజం ప్రతినిధి):** ప్రపంచ ఫుట్ బాల్ దిగ్గజం మెస్సీ శంషాబాద్ విమానాశ్రయంలో సందడి చేశారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం శనివారం నాడు భారత్ కు విచ్చేసిన మెస్సీ.... మొదట కోల్ కత్తా లో పర్యటించారు. అక్కడ తన 70 అడుగుల విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం సాయంత్రం 4:30 కి ప్రత్యేక విమానంలో హైదరాబాద్ చేరుకున్నారు. ఈ మేరకు శంషాబాద్ విమానాశ్రయంలో ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్ తో పాటు సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాష్ మహంతి ఘనంగా స్వాగతం పలికారు. మెస్సీ పర్యటన సందర రేగా కోల్ కత్తా లో అభిమానుల విధ్వంసం ఘటన నేపథ్యంలో శంషాబాద్ విమానాశ్రయంలో భద్రతా సిబ్బంది అప్రమత్తమయ్యారు. మెస్సీ హైదరాబాద్ పర్యటనను పురస్కరించుకొని శంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్ ఆదేశాల మేరకు పోలీసులు గట్టి భద్రతా చర్యలు చేపట్టారు. మీడియాపై సైతం పోలీసులు అడుగడుగునా అంశాలు విధించారు. మరోవైపు ప్రపంచ ఫుట్ బాల్ దిగ్గజం మెస్సీనీ చూసేందుకోసం పలువురు క్రీడాభిమానులు శంషాబాద్ విమానాశ్రయం వద్దకు చేరుకున్నారు. మెస్సీని చూసేందుకు ఎగబడ్డారు. దీంతో పోలీసులు వారిని నిలువరించారు. శంషాబాద్ విమానాశ్రయం నుండి మెస్సీని గట్టి భద్రత మధ్యన హోటల్ తాజ్ ఫలక్ నుమా కు తరలించారు.





# మదనపల్లి ప్రజల రుణం తీర్చుకుంటా

- **సర్పంచ్ కృష్ణ మోని మౌనిక ఆంజనేయులు**
- **36 ఓట్ల మెజార్టీతో సర్పంచ్ గా ఎన్నికైన కృష?మోని మౌనిక**
- **ఉప సర్పంచ్ గా నేనావత్ పాపిత రాజు నాయక్**



**రాజేంద్రనగర్,డిసెంబర్ 13 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని మదనపల్లి ప్రజలు అందించిన ఆశీర్వాదంతో గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తానని నూతన సర్పంచ్ కృష్ణమోని మౌనిక హామీ ఇచ్చారు. ఐదేళ్లు ప్రజలకు సేవ చేసి ప్రజల రుణం తీర్చుకుంటానని ప్రకటించారు. మరోవైపు తనపై ఎంతో విశ్వాసం ఉంచి సర్పంచిగా ఎన్నుకున్న మదనపల్లి ప్రజానీకానికి కృష్ణమోని మౌనిక క ృతజ్ఞతలు చెప్పారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని మదనపల్లి గ్రామపంచాయతీకి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతు దారు సర్పంచ్ అభ్యర్థిగా కృష్ణమోని మౌనిక ఘనవిజయం సాధించారు. ఈ మేరకు భారతీయ జనతా పార్టీకి చెందిన తన సమీప ప్రత్యర్థి లతా ఆంజనేయులు గౌడ్ పై 36 ఓట్ల ఆదిత్యంతో



కృష్ణమోని మౌనిక ఆంజనేయులు ముదిరాజ్ ఘనవిజయం సాధించి సర్పంచ్ సీటును కైవసం చేసుకున్నారు. అదేవిధంగా తమ ప్యానెల్ లోని ఆరుగురు సభ్యులు సైతం వార్డు సభ్యులుగా ఎంపిక కావడం పట్ల ఆమె ఆనందం వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ 2వ వార్డు నుండి కేతావత్ దేవి రవీందర్ సింగ్, 3వ వార్డు నుండి మెగావత్ నానక్ సింగ్,4వ వార్డు నుండి గోనెల నవీన్ ముదిరాజ్, 5వ వార్డు నుంచి రాట్లావత్ గోపాల్, 7వ వార్డు నుండి నేనావత్ పపిత రాజు సింగ్,8వ వార్డు నుండి కట్ట క ృష? పంచాయతీ సభ్యులుగా ఎంపికైనట్లు సర్పంచ్ క ృష?మోని మౌనిక ఆంజనేయులు ముదిరాజ్ వెల్లడించారు. ఈ సందర రేగా మాట్లాడిన సర్పంచ్ కృష్ణమోని మౌనిక ఆంజనేయులు ముదిరాజ్..... మదనపల్లి ప్రజలు తనపై ఎంతో విశ్వాసముంచి సర్పంచ్ గా ఎన్నుకోవడం పట్ల ధన్యవాదాలు చెప్పారు. పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా ఎన్నుకున్న మదనపల్లి ప్రజలకు ఐదేళ్లు సేవ చేస్తానని ప్రకటించారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం క ృషి చేయడంతో పాటు మదనపల్లి గ్రామ సమగ్ర అభివ ృద్ధి కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. మరోవైపు గ్రామపంచాయతీ ఎన్నికల్లో తమ గెలుపు కోసం అహర్నిశలు క ృషి చేసిన గోనెల నరసింహ, మాజీ సర్పంచ్ కె సుదర్శన్ ముదిరాజ్, బాలు సింగ్, రుక్యా సింగ్, చందర్ సింగ్, గోగు సింగ్, ఏ రవికుమార్, కే సురేష్, ఎం వేణు, కే రాజేష్, ఏ కాళిదాస్, జె సేవియా, ఆర్ రవి, ఎన్ హనుమంతు నాయక్, కే అభిలాష్, కే మహేష్, కే నరసింహ తదితర నాయకులు కార్యకర్తలకు సర్పంచ్ కృష్ణమోని మౌనిక ఆంజనేయులు ముదిరాజ్ క ృతజ్ఞతలు చెప్పారు. నాయకులు కార్యకర్తలు సమిష్టి క ృషితోనే పంచాయితీ ఎన్నికల్లో విజయం సాధించామని ఆమె అభిప్రాయపడ్డారు.

### ఉపసర్పంచ్ గా నేనావత్ పపిత రాజు సింగ్

మదనపల్లి గ్రామపంచాయతీ ఉపసర్పంచిగా నేనావత్ పపిత రాజు సింగ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామపంచాయతీ 7వ వార్డు నుండి గ్రామపంచాయతీ సభ్యురాలిగా ఏకగ్రీవంగా ఎన్నికైన నెనావత్ పపిత రాజు సింగ్ ను ఉప సర్పంచ్ గా ఎన్నుకుంటూ సభ్యులు నిర్ణయం తీసుకున్నట్లు సర్పంచ్ కృష్ణమోని మౌనిక వెల్లడించారు.

# ప్రసన్నప్రియ అయ్యప్ప భక్త సమాజము ఆధ్వర్యంలో 49 వ రోజు నిత్యాఅన్నదానం, పడిపూజ





- **అన్నదాత , పడిపూజ ప్రభులు ,జి.రాఘవేంద్ర రెడ్డి పరమేశ్వరి, బి.చైతన్య కుమార్ అపర? కళ్యాణి కుటుంబ సభ్యులు, దంపతులు**

**మన్సూరాబాద్, డిసెంబర్ 13, (నగరనిజం)** మన్సూరాబాద్, సహారా రోడ్ లోని శ్రీ మహా గణపతి, సుబ్రహ్మణ్య, లలితా కామేశ్వర స్వామి, శ్రీ దాసాంజనేయ, నవగ్రహ సహిత శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయము, ప్రసన్న ప్రియ అయ్యప్ప భక్త సమాజము సౌజన్యంతో నిత్యా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. వీరి ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అన్నదాతలు ఆధ్వర్యంలో సుమారుగా 500 మంది అయ్యప్ప భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ... నిత్యాన్నదానం కి సహకరించిన అన్నదాత ప్రభులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని కమిటీ సభ్యులు కోరారు.

# ఐబొమ్మ రవి కస్టడీలో ఉండగా 'అఖండ 2' పైరసీ ఎలా వచ్చింది

- **థియేటర్లలో అధిక ధరలతో సామాన్యులను దోపిడీ చేస్తున్నారన్న నారాయణ**
- **ప్రభుత్వాలు మల్టీప్లెక్స్‌లను కట్టడి చేయాలని డిమాండ్**
- **టికెట్ల ధరల వల్లే ప్రేక్షకులు థియేటర్లకు దూరమవుతున్నారని వ్యాఖ్య**



**హైదరాబాద్,నగరనిజంం:**సినిమా థియేటర్లు, మల్టీప్లెక్స్‌లు మితిమీరిన టికెట్ ధరలు, అధిక ధరలకు అమ్ముతున్న స్నాక్స్‌తో సామాన్యుల జేబులు గుల్ల చేస్తున్నాయని సీపీఐ నేత నారాయణ తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వాలు తక్షణమే జోక్యం చేసుకుని థియేటర్ల యాజమాన్యాల దోపిడీని అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు.నందమూరి బాలక ృష? నటించిన 'అఖండ-2' చిత్రం విడుదలైన రోజే పైరసీకి గురైన ఘటనపై ఆయన మీడియాతో మాట్లాడారు. ఐబొమ్మ రవిని ఉరితీయాలని కొందరు డిమాండ్ చేస్తున్నారని, అయితే అలా చేసినంత మాత్రాన పైరసీ ఆగదని నారాయణ స్పష్టం చేశారు. అసలు నిందితుడు పోలీసు కస్టడీలో ఉండగానే సినిమా ఎలా బయటకు వచ్చిందని ఆయన ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. పైరసీకి మూల కారణాలు వ్యవస్థాగత లోపాలలోనే ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. కేవలం టికెట్ ధరలు పెంచుకుని లాభాలు పొందాలనుకోవడం సరికాదన్నారు. ప్రేక్షకులపై ఇలా ఆర్థిక భారం మోపడం వల్లే వారు పైరసీ వంటి ప్రత్యామ్నాయ మార్గాలను వెతుక్కుంటున్నారని, అందుకే థియేటర్లకు జనం రావడం తగ్గిపోయిందని విశ్లేషించారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE